గోల్కొండ ఎల్లమ్మ ఆలయం
హుండీ లెక్కింపు

మెహిదీపట్నం : గోల్కొండ జగదాంబిక మహంకాళి ఎల్లమ్మ ఆలయం హుండీని లెక్కించారు. 5,6,7 పూజలకు సంబంధించిన హుండీ ఆదాయం రూ.3,22,236 వచ్చింది. దీంతో ఇప్పటి వరకు గోల్కొండ బోనాల్లో జరిగిన 7 పూజలకు మొత్తం ఆదాయం రూ.10, 04,841 వచ్చిందని ఆలయ ఈవో శ్రీనివాస్ రాజు, బోనాల ఉత్సవ కమిటీ అధ్యక్షుడు కాంత అరవిందమహేశ్ కు మార్ తెలిపారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షుడితో పాటు కమి టీ సభ్యులు ఎన్.శ్రీకాంత్, కులవృత్తుల సంఘం అధ్యక్షుడు బి.సాయిబాబాచారి, మహంకాళి పూజారి సురేశ్‌చారి, కులవృత్తుల సంఘం సభ్యులు నర్సింగ్‌రావు, లీలావతి, ఎల్లేశ్, వినోద్ పాల్గొన్నారు.

నేడు 8 వ బోనం పూజ

ఆషాఢ బోనాలు ముగింపు దశకు చేరుకున్నాయి. గోల్కొండ కోటపై వెలసిన జగదాంబిక ఆలయంలో ప్రారంభమయ్యే బోనాలతో తెలంగాణ వ్యాప్తంగా బోనాలు ప్రారంభమవుతాయి. ఇక్కడ జరిగే తొమ్మిదో పూజతో ముగుస్తాయి. గురువారం ఎల్లమ్మ ఆలయంలో 8వ బోనం పూజ జరుగుతుంది. అమ్మవారికి అర్చనలు, పూజలు ఉంటాయని ఈవో శ్రీనివాస్‌రాజు తెలిపారు.

అధ్యక్షుడిగా గెలిపించండి

చిక్కడపల్లి, జూలై 31 : రాష్ట్ర పద్మశాలి సంఘం ఎన్నికల్లో సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా గెలిపించాలని గ్రేటర్ హైదరాబాద్ పద్మశాలి సంఘం అధ్యక్షుడు వలకాటి రాజ్‌కుమార్ విజ్ఞప్తి చేశారు. బుధవారం భోలక్‌పూర్ పద్మశాలి సంఘం అధ్యక్షుడు బింగి నవీన్‌తో కలిసి ఎన్నికల అధికారికి నామినేషన్ అందజేశారు. ఆయన మాట్లాడుతూ.. సంఘం వ్యవస్థాకుడు నేత రామ శ్రీనివాస్ ఆశయాలకు అనుగుణంగా పనిచేసేందుకు పద్మశాలీలు ఐక్యంగా ఓట్లు వేసి గెలిపంచాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో పద్మశాలి సంఘం అడక్ కమిటీ అధ్యక్షుడు వేముల బాలరాజు, ప్రదాన కార్యదర్శి శ్రీనివాస్, సుధాకర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.



సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేస్తున్న కార్పొరేటర్ దూసరి లావణ్య గౌడ్

సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం

గోల్నాక, జూలై 31 : పేద, మధ్య తరగతి ప్రజలకు ఆపత్కాలంలో సీఎం రిలీఫ్ ఫండ్ వరం లాంటిదని గోల్నాక కార్పొరేటర్ దూసరి లావణ్యశ్రీనివాస్ గౌడ్ అన్నారు. బుధవారం గోల్నాకలోని క్యాంపు కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాజీ మంత్రి హరీశ్ రావు సిఫారసుతో పలువురు లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన రూ.16.5 లక్షల విలువగల చెక్కులను కార్పొరేటర్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

ప్యాలెస్ కాలనీలో సీసీ రోడ్డు పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రాజాసింగ్, కార్పొరేటర్

అబిడ్స్, జూలై 31 : గోషామహల్ నియోజకవర్గం అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే టి.రాజాసింగ్ పేర్కొన్నారు. ప్యాలెస్ కాలనీలో రూ.45 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఎమ్మెల్యే బుధవారం కార్పొరేటర్ డాక్టర్ సురేఖ ఓం ప్రకాశ్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ర్బంగా ఎమ్మెల్యే రాజాసింగ్ మాట్లాడుతూ.. ప్రతి బస్తీలో ప్రజలకు సమస్యలు లేకుండా చర్యలు చేపడతున్నామన్నారు. తాగునీరు, విద్యుత్, మెరుగైన రోడ్ల సదుపాయం కోసం కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకవస్తే పరిష్కారానికి చర్యలు తీసుకుంటానన్నారు. కార్యక్రమంలో జై వేణుగోపాల్, లైన్ ఇన్‌స్పెక్టర్ కల్యాణ్, బజాజ్ కిశోర్, జ్ఞానేశ్వర్, వివేకానంద, నిర్మల్, రాజ్, రాకేశ్, శైలెందర్ యాదవ్, దీపక్, సోలం పాల్గొన్నారు.

నర్సింగ్ కౌన్సిల్ రిజిస్ట్రార్‌పై చర్యలు తీసుకోవాలి

ఫిర్యాదు చేసిన నిరుద్యోగ జేఏసీ తెలంగాణ రాష్ట్ర చైర్మన్ నీల వెంకటేశ్

కాచిగూడ, జూలై 31: అవినీతి, అక్రమాలను ప్రోత్సహిస్తూ 11 ఏండ్లుగా అక్కడే తిష్ట వేసి,విద్యార్థుల జీవితాలతో చెలగాటమడుతున్న తెలంగాణ నర్సింగ్ కౌన్సిల్ రిజిస్ట్రార్ బండ విద్యావతిపై చర్యలు తీసుకోవాలని నిరుద్యోగ జేఏసీ తెలంగాణ రాష్ట్ర చైర్మన్, బీసీ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నీల వెంకటేశ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం సచివాలయంలో ప్రభుత్వ వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కార్యదర్శి డాక్టర్ క్రిస్టినా జడ్.చోంగ్తు ఐఏఎస్‌ను నీల వెంకటేశ్, నిరుద్యోగ యువకులు కలిసి వినతి పత్రం అందజేశారు.
త్వరలో సీఎం రేవంత్‌రెడ్డి, ఆరోగ్య మంత్రి దామోదర రాజనర్సింహను కలిసి ఫిర్యాదు చేయనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో సాయికృష్ణ, శివకృష్ణ, మధు,మహేశ్,నిరంజన్ పాల్గొన్నారు.

అర్హులకే మత్స్యకార సొసైటీలో సభ్యత్వం

అబిడ్స్, జూలై 31 : అర్హులకే మత్స్యకార సొసైటీలో సభ్యత్వం ఉంటుందని ఫిషరీస్ ఫెడరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్ పేర్కొన్నారు. కూకట్‌పల్లిలోని ఫిష్ మార్కెట్ సముదాయాన్ని ఆయన బుధవారం జిల్లా మత్స్య శాఖ అధికారి(డీఎఫ్ఓ) పూర్ణిమతో కలిసి ఆకస్మిక తనిఖీ చేశారు. ఆయన మార్కెట్‌లోని స్టాళ్ల నిర్వాహకులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. మెట్టు సాయి కుమార్ మాట్లాడుతూ.. ఫిష్ మార్కెట్ స్టాళ్లలో అర్హులు మాత్రమే ఉండాలని, అనర్హులను వెంటనే తొలగించాలని డీఎఫ్ఓను ఆదేశించారు. అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో సత్యం, శ్రీరంగం, నాగిరెడ్డి, సుభాష్ రెడ్డి, తూము వేణు పాల్గొన్నారు.

కూకట్‌పల్లిలోని ఫిష్ మార్కెట్‌లో ఆకస్మిక తనిఖీ చేసి వివరాలు తెలుసుకుంటున్న ఫిషరీస్ ఫెడరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్

నూతన క్రిమినల్ చట్టాలపై అవగాహన ఉండాలి

చిక్కడపల్లి, జూలై 31: బాగ్‌లింగంపల్లిలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ లా కళాశాలలో భాతర నూతన క్రిమినల్ చట్టాలపై సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో ఓయూ ప్రొఫెసర్ విజయలక్ష్మి, ప్రొఫెసర్ రాధిక యాదవ్ హాజరయ్యారు. విజయలక్ష్మి మాట్లాడుతూ.. ప్రస్తుతం న్యాయవ్యవస్థలో వస్తున్న మార్పులు వివరించారు. నూతన క్రిమినల్ చట్టాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో లా కళాశాల ప్రిన్సిపాల్ సృజన, డాక్టర్ పద్మజ, శిరీష పాల్గొన్నారు.

పదవీ విరమణ పొందిన నిలోఫర్ ఆర్ఎంఓ డా.రమేశ్ దాంపురిని ఉస్మానియా మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డా.నరేంద్రకుమార్, నిలోఫర్ దవాఖాన ఇన్‌చార్జి సూపరింటెండెంట్ డా.రవికుమార్, ప్రభుత్వ వైద్యుల సంఘం అధ్యక్షుడు డా.వినోద్‌కుమార్, కోశాధికారి డా.శ్రీకాంత్ సన్మానించారు.

ఒంటరి మహిళలకు చేయూత
గొప్ప కార్యక్రమం

ఒంటరి మహిళలకు చేయూత అందించడం గొప్ప మానవీయ కార్యక్రమని బీసీ కమిషన్ చైర్మన్ డా.వకుళాభరణం కృష్ణమోహన్ రావు అన్నారు. బుధవారం రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో ఆర్‌జే ఇన్స్పిరేషన్ హెల్పింగ్ హ్యాండ్స్ సంస్థ లోగోను ఆవిష్కరించి వకుళాభరణం కృష్ణమోహన్‌రావు మాట్లాడుతూ.. విధి వైపరిత్యం కారణంగా సమాజంలో ఒంటరి మహిళలుగా జీవితాలు గడుపుతున్న వారిని గుర్తించి , వారి కుటుంబాలకు చెందిన పిల్లలకు చదువు, ఆరోగ్యం, ఇతరత్రా సమస్యల నిమిత్తం ఆర్థిక సహాయం అందించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో సంస్థ అధినేత కార్తీక్, గోపికార్తిక్, కృష్ణవేణి, అనిత పాల్గొన్నారు.

- రవీంద్రభారతి

సమస్యల పరిష్కారానికి కృషిచేస్తా



గ్రంథాలయ పరిషత్ చైర్మన్ డాక్టర్ రియాజ్ సన్మానిస్తున్న సంఘం నాయకులు

చిక్కడపల్లి, జూలై 31 : గ్రంథాలయాల అభివృద్ధి, ఉద్యోగుల సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని గ్రంథాలయ పరిషత్ చైర్మన్ డాక్టర్ రియాజ్ అన్నారు. హైదరాబాద్ టీఎన్‌జీవో యూనిట్ ఉద్యోగుల సంఘం అధ్యక్ష, కార్యదర్శి శాగంటి అయోధ్య, బొల్లం మహేందర్ ఆధ్వర్యంలో బుధవారం నగర కేంద్ర గ్రంథాలయంలో చైర్మన్ రియాజ్‌కు ఆత్మీయ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. టీఎన్‌జీవో సెంట్రల్ అధ్యక్షుడు మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి ఎస్.ఎం.ముజీబ్ హుస్సేన్‌లను సన్మానించారు. కార్యక్రమంలో గ్రంథాలయ సంచాలకులు ఏఈవీఎన్ రాజు, టీఎన్‌జీవో జిల్లా కార్యదర్శి విక్రమ్, నగర గ్రంథాలయ సంస్థ కార్యదర్శి పద్మజ, గ్రంథాలయ యూనిట్ సంఘం నాయకులు వెంకటేశ్ యాదవ్, కృష్ణారెడ్డి, శుక్లా దేవి, మదన్మోహన్, రామ్మోహన్, సుకేశ్, శంకర్, హరి బాబు, రమేశ్, వర ప్రసాద్ పాల్గొన్నారు.

ఎలహంక రైల్లో
సెల్‌ఫోన్ చోరీ..

కాచిగూడ,జూలై 31: ఎలహంక రైల్లో ప్రయాణికుడి బ్యాగులోంచి గుర్తు తెలియని వ్యక్తులు ఖరీదైన సెల్‌ఫోన్ తస్కరించారు. కాచిగూడ రైల్వే ఇన్‌స్పెక్టర్ ఎల్లప్ప తెలిపిన వివరాల ప్రకారం.. సీతాఫల్‌మండికి చెందిన రామ్‌సింగ్ మీనా కుమారుడు శ్రీరామ్ మీనా ఎలహంక రైల్లో కాచిగూడకు వస్తుండగా గుంతకల్ రైల్వేస్టేషన్‌లో సమీపంలో గుర్తుతెలియని వ్యక్తులు బోగిలోకి వచ్చి 2 ఖరీదైన సెల్‌ఫోన్లు, విలువైన వస్తువులను దొంగిలించుకుని పారిపోయారు. బుధవారం బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని, తదుపరి విచారణ నిమిత్తం గుంతకల్ రైల్వే పోలీస్‌స్టేషన్‌కు బదిలి చేసినట్లు తెలిపారు.

గ్యారంటీలు అమలుచేయాలి

కాచిగూడ కార్పొరేటర్‌ను హౌస్ అరెస్ట్ చేస్తున్న కాచిగూడ పోలీసులు

కాచిగూడ, జూలై 31: కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీ హమీలను అమలుచేయాలని కాచిగూడ కార్పొరేటర్ ఉమారమేశ్ యాదవ్ డిమాండ్ చేశారు. మహిళలు, చిన్నారులపై జరుగుతున్న దాడులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ రాష్ట్ర బీజేపీ మహిళా మోర్చా ఆధ్వర్యంలో బుధవారం అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భగా ముందస్తుగా కాచిగూడ పోలీసులు కార్పొరేటర్‌ను హౌస్ అరెస్ట్ చేశారు. కార్యక్రమంలో రమాదేవి పాల్గొన్నారు.

బీసీలకు రిజర్వేషన్లు పెంచాలి

ఉస్మానియా యూనివర్సిటీ, జూలై 31: స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించకుండా ఎన్నికలు నిర్వహిస్తే కాంగ్రెస్‌కి బీసీలు బుద్ధి చెబుతారని బుధవారం బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ ఓ ప్రకటనలో హెచ్చరించారు. కులగణన జరగాలని రాహుల్‌గాంధీ పార్లమెంట్‌లో పోరాడుతుంటే ఇక్కడ రాష్ట్ర ప్రభుత్వం కులగణనను స్కిప్ చేద్దామని చూడడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఈ విషయంపై కాంగ్రెస్ ఎమ్మెల్యేలు మాట్లాడాలని డిమాండ్ చేశారు.

8న వార్షికోత్సవం

కాచిగూడ, జూలై 31 : ఎంఎంఎన్ గ్రూప్ మొదటి వార్షికోత్సవం ఈ నెల 8 న సికింద్రాబాద్‌లోని ఎస్‌వీఐటీ కన్వెన్షన్‌లో నిర్వహిస్తున్నట్లు సంస్థ వ్యవస్థాపకుడు మడి పడిగె రాజు తెలిపారు. బుధవారం కాచిగూడలో విలేకరుల సమావేశంలో సంస్థ ప్రతినిధులతో కలిసి ఆయన మాట్లాడుతూ.. వేడుకలకు దేశ, విదేశాల నుంచి పారిశ్రామిక, వ్యాపారవేత్తలు హాజరుకానున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో విపిన్, సిద్దూ, పి.శ్రీకాంత్, ఫరా, దీప్తి, సత్యవతి ప్రసన్న, తేజశ్రీ, చారూ, శ్రీధర్, సంతోష్, నర్సింగ్ పాల్గొన్నారు.

నాంపల్లి నియోజకవర్గానికి చెందిన సయ్యద్ ఎజాజ్, మహ్మద్ నజీబ్ నూతనంగా ఏర్పాటు చేసిన షాలిమార్ దాబాను తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ ప్రారంభించారు. కార్యక్రమంలో బాసిత్ పాల్గొన్నారు. - మెహిదీపట్నం

వ్యవసాయ కూలీలకు రుణాలు మాఫీచేయాలి

రవీంద్రభారతి, జూలై 31 : రైతులతో పాటు వ్యవసాయ కూలీలకు కూడా బ్యాంకు రుణాలు మాఫీ చేయాలని దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షుడు వడ్లమూరి కృష్ణస్వరూప్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం డీబీపీ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో వడ్లమూరి కృష్ణస్వరూప్ మాట్లాడుతూ.. రైతుల ముసుగులో భూస్వామ్య వర్గానికి ప్రజాధనాన్ని ధారదత్తం చేస్తున్నారని.. వాస్తవానికి పంటలు.. వ్యవసాయం చేసేది రైతు కూలీలేనని వీరంతా మెజార్టీ దళిత బహుజన సామాజిక ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గం వారేనని తెలిపారు. ఎంతో శ్రమతో వ్యవసాయం ఉత్పత్తిని రాబట్టేది వ్యవసాయ కార్మికులేనన్నారు. తక్షణమే రేవంత్‌రెడ్డి ఎన్నికల వాగ్దానంలో చెప్పినట్లుగా రైతులతోపాటు రైతు కూలీలకు రైతు బంధుతో పాటు బ్యాంకు రుణాలు మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. రైతు కూలీలను గుర్తించాలని వారికి గ్రామస్థాయిలో గుర్తింపు కార్డులు ప్రభుత్వం మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మికులకు ఐదు వేల కోట్ల రూపాయలతో ప్రత్యేక బడ్జెట్ నిధులు కేటాయించాలని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్ నుంచి ఈ వర్గానికి చెందిన రైతు కూలీల బ్యాంకు రుణాలు మాఫీ చేయాలన్నారు. సబ్‌ప్లాన్ నిధులు ఖర్చుచేయాలని సీఎం రేవంత్‌రెడ్డి, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్కలను ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గోలి నరేశ్, మాతంగి హనుమంతు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న వడ్లమూరి కృష్ణస్వరూప్

సమస్యలు పరిష్కరించాలి

పారిశుధ్య సమస్యలు పరిష్కరించాలని ఖైరతాబాద్ జడ్పీ అనురాగ్ జయంతి అన్నారు. బుధవారం నాంపల్లి నియోజకవర్గంలోని మల్లేపల్లి, ఆసిఫ్‌నగర్, మెహిదీపట్నం డివిజన్లలో జోనల్ కమిషనర్, సర్కిల్ -12 డిప్యూటీ కమిషనర్ నాగేశ్వర్ రావు, ఏఎంఓహెచ్ డాక్టర్ ఎజాజ్ ఖాసీంతో కలిసి పర్యటించారు. ప్రధానరోడ్ల పక్కన పేరుకుపోయిన చెత్తను చూసిన జడ్పీ చెత్త తరలింపు ఎప్పటికప్పుడు చేపట్టాలని ఆదేశించారు.

- మెహిదీపట్నం

సన్మానం..

ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడానికి కృషి చేస్తానని గోల్కొండ ఏరియా సూపరింటెండెంట్‌గా నియమితులైన డాక్టర్ పి.వి.శ్రీనివాస్ రావు అన్నారు. బుధవారం గోల్కొండ సూపరింటెండెంట్‌గా నియమితులైన డాక్టర్ పి.వి .శ్రీనివాస్ రావుకు మాజీ సూపరింటెండెంట్ డాక్టర్ మహ్మద్ మజహరుల్లా బాధ్యతలు అప్పగించి సన్మానించారు.

- మెహిదీపట్నం

వివిధ కోర్సుల పరీక్షా ఫీజు స్వీకరణ

ఉస్మానియా యూనివర్సిటీ, జూలై 31: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని వివిధ కోర్సుల పరీక్షా ఫీజును స్వీకరించనున్నట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. ఎమ్మెస్సీ (ఆడియాలజీ), ఎమ్మెస్సీ (స్పీచ్ లాంగ్వేజ్ ప్యాథలజీ) కోర్సుల రెండు, నాలుగో సెమిస్టర్ రెగ్యులర్, బ్యాక్‌లాగ్, మొదటి, మూడో సెమిస్టర్ బ్యాక్‌లాగ్, ఇంప్రూవ్‌మెంట్ పరీక్షా ఫీజును ఈ నెల 5లోగా సంబంధిత కళాశాలల్లో చెల్లించాలన్నారు. రూ. 300 అపరాధ రుసుముతో 12 వరకు చెల్లించవచ్చన్నారు. ఐదేళ్ల ఇంటిగ్రేటెడ్ ఎంబీఏ కోర్సు రెండు, నాలుగు, ఆరు, ఎనిమిది, పదో సెమిస్టర్ రెగ్యులర్, బ్యాక్‌లాగ్, ఇంప్రూవ్‌మెంట్, మొదటి, మూడు, అయిదు, ఏడు, తొమ్మిదో సెమిస్టర్ బ్యాక్‌లాగ్, ఇంప్రూవ్‌మెంట్ పరీక్షా ఫీజును ఈ నెల 12వరకు సంబంధిత కళాశాలల్లో చెల్లించాలన్నారు. రూ.300 అపరాధ రుసుముతో 17వరకు చెల్లించే అవకాశం ఉంటుందన్నారు. ఈ పరీక్షలను ఈ నెలలోనే నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇతర వివరాలకు ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో చూసుకోవచ్చని సూచించారు.

రీవాల్యూయేషన్‌కు దరఖాస్తుల ఆహ్వానం

ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని బీఈ (ఏఐసీటీఈ) కోర్సుల పరీక్షా ఫలితాల రీవాల్యూయేషన్‌కు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కోర్సుల ఎనిమిదో సెమిస్టర్ మెయిన్, బ్యాక్‌లాగ్ పరీక్షా ఫలితాలను ఇప్పటికే విడుదల చేశామని చెప్పారు. విద్యార్థులు తమ మార్కు మెమోలను రెండు వారాల తరువాత నుంచి సంబంధిత కళాశాలల్లో తీసుకోవాలని సూచించారు. ఈ ఫలితాలపై రీవాల్యూయేషన్‌కు దరఖాస్తు చేసుకోవాలనుకుంటే ఒక్కో పేపర్‌కు రూ.800 చొప్పున చెల్లించి, ఈ నెల 6లోగా టీఎస్ ఆన్‌లైన్ కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. రూ.200 అపరాధ రుసుముతో 8 వరకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. జవాబు పత్రాల నకలు పొందగోరువారు ఒక్కో పేపర్‌కు రూ.1000 చొప్పున చెల్లించి ఈ నెల 8లోగా తమ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

వివిధ కోర్సుల పరీక్షా ఫలితాల విడుదల

ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని వివిధ కోర్సుల పరీక్షా ఫలితాలను విడుదల చేసినట్లు కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. హోటల్ మేనేజ్‌మెంట్ కోర్సులు (బీసీటీసీఏ, బీహెచ్ ఎంసీటీ) కోర్సుల పరీక్షల రీవాల్యూయేషన్ ఫలితాలతో పాటు బీఫార్మసీ (పీసీఐ) పరీక్షా ఫలితాలను విడుదల చేసినట్లు చెప్పారు.

వివిధ కోర్సుల పరీక్షా తేదీల ఖరారు

ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని వివిధ కోర్సుల పరీక్షా తేదీలను ఖరారు చేసినట్లు కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. బీఏఎస్ ఎల్‌పీ (సీబీసీఎస్) మూడు, అయిదో సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షలను ఈ నెల 9 నుంచి, ఎంబీఏ (సీబీసీఎస్) రెండు, నాలుగో సెమిస్టర్ మెయిన్, బ్యాక్‌లాగ్, మూడో సెమిస్టర్ బ్యాక్‌లాగ్ పరీక్షలను ఈ నెల 12 నుంచి నిర్వహించనున్నట్లు చెప్పారు.

తెలంగాణ ఐకాన్ అవార్డ్స్ లోగో ఆవిష్కరణ

రవీంద్రభారతి : బిగ్ రీల్స్ ఈ సినిమా వారపత్రిక 25వ సంచిక విడుదల సందర్భంగా తెలంగాణ వాయిస్ స్టూడియో, భాషా సాంస్కృతిక శాఖ నిర్వహిస్తున్న తెలంగాణ ఐకాన్ - 2024 పురస్కారాలు అందిస్తుంది. వివిధ రంగాల్లో ఉన్నతస్థాయికి చేరిన ప్రముఖులను వారి సేవలను అందరికి తెలిసేలా పెద్దల సమక్షంలో సన్మానించి తెలంగాణలోని ఐకాన్స్‌ను పరిచయం చేసే కార్యక్రమం డాక్టర్స్, లాయర్స్, సోషల్‌వర్కర్స్ రిపోర్టర్, సినిమాఫీల్డ్ 24 క్రాఫ్ట్స్ , మీడియా ఓనర్స్, స్టేజీ ఆర్టిస్ట్స్, రియల్ ఎస్టేట్ నుంచి దరఖాస్తులు స్వీకరించబడుతాయన్నారు. లోగో, గోడపత్రిక ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భాషా సాంస్కృతికశాఖ సంచాలకులు డాక్టర్ మామిడి హరికృష్ణ విచ్చేసి పోస్టర్ ఆవిష్కరించారు. హైకోర్టు అడ్వకేట్లు వి.వి.రావు, గంగాధర్‌గౌడ్, రమేశ్ కిషన్‌గౌడ్ పాల్గొన్నారు.



లోగోను ఆవిష్కరిస్తున్న డాక్టర్ మామిడి హరికృష్ణ

PUBLIC NOTICE

IN THE COURT OF HON'BLE XIX JUNIOR CIVIL JUDGE AT HYDERABAD
OS NO. 1481 of 2023

APPARI AMMAJI, D/o. Late Vasamsetty Sreerama Setty, W/o. Appari Trinadha, Aged about 46 years, Occ: House hold, R/o. 2-2-1109/3/2, Bagh Amberpet, Hyderabad-500 013. ...Plaintiff

And

1) Vasamsetty Srinivas, S/o. Late Vasamsetty Sreerama Setty, Aged about 46 years, Occ: Govt. Employee, O/o. Dy. State Tax Officer, Commercial Tax Department, R/o. Hyderabad, O/o. Musherabad Circle, Secunderabad Division, Hyderabad.
2) Mandal Revenue Authority cum Thasildar Amberpet, Hyderabad-500 013.
3) All concern ...Defendants

To
All concern [D3]

Above plaintiff filed the above suit against you for declaration of legal heirs before the Hon'ble Court. The Hon'ble Court pleased to order to issue summons to above named defendants by way of publication in Newspaper vide docket orders dated 08-05-2024. Therefore, all the concerned to take notice that the above case is posted to 13/08/2024 for your appearance either in person or through your Advocate at 10.30 a.m. for placing your objections, claims, etc., in writing, failing which ex-parte orders will be pronounced against you based on available records by the Hon'ble Court.

By the order of the Court
O/o. M.V. MANISEKHAR &
Smt. PADMAJA MALLAVAJJULA, Advocates,
New Nallakunta Hyderabad 500 044, **Cell 9948077168.**